మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం
శనివారం, అక్టోబర్ 28, 2023 పేజీలు :

# వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ అభ్యర్థి నాయిని నే



**హనుమకొండ, అక్టోబర్ 27, మనం న్యూస్ :** వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నాయిని రాజేందర్ రెడ్డి కి అధిష్టానం టికెట్ కేటాయించింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ప్రజలకు చేస్తున్న సేవను అధిష్టానం గుర్తించి తనకు వరంగల్ పశ్చిమ టికెట్ కేటాయించినందుకు అధిష్టానానికి ధన్యవాదములు తెలుపుతూ ప్రజలు చూపిస్తున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ పశ్చిమ నుండి తనను శాసనసభ్యునిగా గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను అభ్యర్థించారు.

## ఎన్నికల సిబ్బంది పిఓ, ఏపీఓ లకు శిక్షణ తరగతుల ఏర్పాట్లను పూర్తి చేయాలి



### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ములుగు, అక్టోబర్ 27, మనం న్యూస్ :** ఎన్నికల సిబ్బంది పిఓ, ఏపీఓ లకు నిర్వహించనున్న శిక్షణ తరగతులకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లలో ఎన్నికల సిబ్బంది పిఓ, ఏపీఓ లకు నిర్వహించనున్న శిక్షణ తరగతుల గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని అన్నారు. ఈ నెల 28, 30 తేదీలలో శనివారం, సోమవారం రెండు రోజులు మాస్టర్ ట్రైనర్స్ చే ఎన్నికల సిబ్బంది పిఓ లకు, ఏపిఓ లకు, ఓపిఓ లకు మొదటి రోజు 450 మందికి, రెండవ రోజు 350 మంది సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడి డిఎస్ వెంకన్న, కలెక్టరేట్ ఏఓ ప్రసాద్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, జిల్లా ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి సుదర్శన్ రెడ్డి, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువతను నట్టేట ముంచిన బిఆర్ఎస్







**హనుమకొండ, అక్టోబర్ 27, మనం న్యూస్ :** యువకుల బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణాలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక యువతను నట్టేటా ముంచిందని తెలంగాణా రాష్ట్రము ఏర్పాటు చేస్తామని చెప్పి తెలంగాణా రాష్ట్రము ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నది సోనియా గాంధీ అని అన్నారు. ప్రజా దీవన యాత్రలో భాగంగా శుక్రవారం నాన్య తండ, సిద్ధార్థ నగర్ మీదుగా సాగి బాబు క్యాంప్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణా ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చింది, ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో తమ కళలు సాకారం చేసుకుందామంటే నిరాశే మిగిలింది తెలంగాణాలో బడుగు బలహీన వర్గాలు యువకులకు అడి ఆశే అయింది. బాగుపడ్డది అంటే అది కేసిఆర్ వారి కుటుంబం మాత్రమే. తెలంగాణా రాష్ట్రాన్ని చెదలు పట్టినట్టు పట్టి తెలంగాణా రాష్ట్రాన్ని మొత్తం కేసీఆర్ కుటుంబం దోచుకుంది యువకుల బలిదానాల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం యువతను నిర్వీర్యం చేసింది, తెలంగాణా రాష్ట్రము నియంత పాలనలో ఉంది ప్రమాదపుటంచుల్లో ఉంది. పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.

### కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం...

తెలంగాణా రాష్ట్రము ఏర్పాటు విషయంలో మాట నిలబెట్టుకున్నట్లే ఇప్పుడు కాంగ్రెస్ గ్యారంటీ లన్నింటిని మాహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత ఈ 6 గ్యారంటీ స్కీం లను తక్షణమే అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, డివిజన్ అధ్యక్షుడు గజపాక రమేష్. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జి. రత్నాకర్ రెడ్డి, జి. రమాకాంత్ రెడ్డి, మహమ్మద్ గౌస్. లింగమూర్తి. లక్ష్మణ్ నాయక్, ఏ. రమేష్, కృష్ణ,రాజేష్, సతీష్, అభినవ్, రేవతి, ఎం అశ్విని, సంతోషమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



**రఘునాథపల్లి, అక్టోబర్ 27, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మొదటి నుండి కేసీఆర్ దళితులపై చిన్న చూపు చూస్తున్నారని స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిరా కేసీఆర్ పై మండపడ్డారు. నవంబర్ 30 వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా శుక్రవారం జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని మండల గూడెం, ఆర్ఆర్ బంగ్లా, ఎర్రగట్టు తండా, మేకల గట్టు తదితర గ్రామాల్లో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు దక్కాలంటే అది కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమని అన్నారు. కేసీఆర్ కు దళితులంటే గౌరవం లేదని, అందుకే దళితులను కాకుండా ఎస్సీ సామాజిక వర్గం మరో వ్యక్తికి టికెట్ ఇచ్చారని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలోని ఐదు మండలాలలో టిక్కెట్ ఇవ్వడానికి ఒక -మిగతా 2లో

# అభివృద్ధి,సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం



**నడికూడ, అక్టోబర్ 27, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం బిఆర్ఎస్ తోనే సాధ్యమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలియజేశారు. శుక్రవారం నడికూడ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన 100 మందికి పైగా ఆయా పార్టీలకు రాజీనామా చేస్తూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరగా వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టో ప్రతిపక్షాల్లో గుబులు మొదలైందన్నారు.ఆసరా పింఛన్లు రూ.3 వేలకు పెంపు, వికలాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంపు, ప్రతి మహిళకు రూ.3 వేల పింఛన్, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితి రూ.15 లక్షలకు పెంపు, రైతు బంధు 16 వేల రూపాయలకు పెంపు, తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్నబియ్యంతో పాటు 5 లక్షల బీమా సౌకర్యం మరోసారి బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే అమలవుతాయన్నారు. గత పాలకుల హయాంలో పరకాల అభివృద్ధికి నోచుకోలేదని, గడిచిన 9 ఏండ్లలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచామన్నారు. రాష్ట్రంలో మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, పరకాలలో సైతం గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులను నింపారన్నారు. కాంగ్రెస్, బిజెపి లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, 60 గ్యారంటీలు ఇచ్చినా చెయ్యికి ఓటు వేసే పరిస్థితి లేదన్నారు. సంక్షేమం, అభివృద్ధి బారాసతోనే సాధ్యమన్నారు.

## వాక్యానుసారముగా జీవించు వారు గొప్పవారు

**ప్రభావతి ఏసుపాదం**



**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 27, మనం న్యూస్ :** వాక్యానుసారముగా జీవించు వారు గొప్పవారని ప్రభావతి ఏసుపాదం అన్నారు.

## వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా కేఆర్ నాగరాజు



**వర్ధన్నపేట, అక్టోబర్ 27, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్టానం కేఆర్ నాగరాజు కు టికెట్ కేటాయించింది. ఈ సందర్భంగా కేఆర్ నాగరాజు అధిష్టానానికి ధన్యవాదములు తెలిపారు.

# బెరాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరము

**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 27, మనం న్యూస్ :** బెరాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 1 బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అనుభవజ్ఞులైన వైద్యులచే బెరాకా ప్రేయర్ హౌజ్, గోకుల్ ప్లాట్స్, వెంకటరమణ కాలనీ, కెపిహెచ్‌బి కాలనీ, 9వ ఫేజ్ వెనుక కూకట్‌పల్లి హెదరాబాద్ నందు ఉచిత వైద్య శిబిరము కలదని ఇట్టి వైద్య శిబిరమును ప్రజలు వినియోగించుకోవాలని ఫౌండేషన్ వారు తెలియజేశారు.




## దేవుని వాక్యమును పంచుకున్న షెకీనా గ్లోరీ



**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 27, మనం న్యూస్ :** ఉమెన్స్ సొసైటీ ఆఫ్ క్రిస్టియన్ సర్వీస్ మెథడిస్ట్ చర్చ్ మెహదీపట్నం లో సిస్టర్ షారోన్ షెకీనా గ్లోరీ కాలేబ్ దేవుని వాక్యమును గొప్పగా పంచుకున్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం



**వరంగల్, మనం న్యూస్:** బీజేపీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు తరలివచ్చి ప్రదీప్ రావు గారికి తమ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు, వరంగల్ మాజీ మేయర్ డాక్టర్ తక్కెళ్లపెల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ కోసం పనిచేసే ప్రతీ కార్యకర్త వరంగల్ తూర్పు నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు గారిని గెలిపించడానికి సమిష్టిగా కృషిచేయాలన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు దీటుగా నిలబడి వారిని ఎదుర్కొని ఎన్నికల్లో గెలిచే సత్తా ప్రదీప్ రావు గారికి ఉందన్నారు. ప్రజలు కూడా బిజెపి వైపు, నరేంద్ర మోడీ గారు ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యారని పేర్కొన్నారు. తెలంగాణలో బిజెపి గాలి వీస్తున్నదని, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పట్ల ప్రజలు విసుగుచెందారని అన్నారు. ప్రదీప్ రావు గారి నాయకత్వం మీద ప్రజలకు ఎంతో నమ్మకముందని, ఈ సారి ఎన్నికల్లో గెలిచి తూర్పునియోజక వర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇన్ని సంవత్సరాలుగా తూర్పు నియోజక వర్గంలో, రాష్ట్రంలో అధికారంలో ఉండి కూడా అధికార, కాంగ్రెస్ పార్టీలు మన నియోజకవర్గానికి చేసిందేమిలేదని విమర్శించారు. అనంతరం ప్రదీప్ రావుగారు మాట్లాడుతూ... తాను అన్ని కులాలు, మతాలతో మంచి సబంధాలు కలిగివున్నాయని, వారంతా నాకు మద్దతుగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపిని నియోజక వర్గంలో, రాష్ట్రంలో అధికారంలోకి తెచ్చుకొని అభివృద్ధి చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నానన్నారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, ప్రజలంతా కలిసి సహకరిస్తే తూర్పులో బిజెపి జెండా ఎగురవేయటం పెద్ద సమస్యేమీ కాదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు పొన్ను రాధాకృష్ణన్ వరంగల్ జిల్లా ఇన్చార్జ్ కోటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాజీ మేయర్ డాక్టర్ టి రాజేశ్వరరావు మాజీ శాసనసభ్యులు వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ మాజీ శాసనసభ్యులు శ్రీరాములు ఈ రాష్ట్ర నాయకులు నరహరి వేణుగోపాల్ రెడ్డి సీనియర్ నాయకులు రాజయ్య యాదవ్ గారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ సీనియర్ నాయకులు వంగాల సమిరెడ్డి అశోక్ రెడ్డి వన్నాల వెంకటరమణ గంటా రవి సముద్రాల పరమేష్ మంతెన రమేష్ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ జిల్లా పదాధికారులు డివిజన్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇన్చార్జులు బూతు అధ్యక్షులు మోర్చాల అధ్యక్షా కార్యవర్గం సోషల్ మీడియా కన్వీనర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....

# అన్ని వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి.....**
దళితులు కూడా కేసీఆర్ కు దొరకలేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నుండి కెసిఆర్ దళితులను, నిరుద్యోగులను మోసం చేస్తూనే ఉన్నాడని ఇక ఆయన మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. సోనియా గాంధీ తుక్కుగూడలో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మాట తప్పకుండా నెరవేరుస్తుందని తెలిపారు. రామలక్ష్మణులు అని చెప్పుకునే కడియం శ్రీహరి తాటికొండ రాజయ్య స్టేషన్ ఘనపూర్ కి చేసింది ఏమీ లేదని అన్నారు. కడియం శ్రీహరి టిడిపి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సమయంలో తనకు ఎదురు తిరిగిన వారిని ఎన్‌కౌంటర్ చేయించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి, మాజీ జెడ్పిటిసి లింగాల జగదీశ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి, ఎంపీటీసీ లు అల్లిబిల్లి కృష్ణ, పెర్నె ఉషా, రచ్చ సోమనాదం, జిల్లా మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కబ్జా చేశానని నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తా

**-రేపు ఉదయం ఎనిమిది గంటలకు భద్రకాళి దేవాలయం వద్దకు కుటుంబ సభ్యులతో వస్తా..**
**-వినయ్ భాస్కర్ కూడా కుటుంబ సభ్యులతో వచ్చి ప్రమాణం చేయాలి**
**నాయిని రాజేందర్ రెడ్డి**



**హనుమకొండ, అక్టోబర్ 27, మనం న్యూస్ :** 37 సంవత్సరాల రాజకీయ జీవితంలో మొదటిసారి అవకాశం రాబోతుంది. ఏనాడు ఒక్క తప్పు చేయలేదు అవకాశం వస్తుందంటే ని జ న ్ వ ం ్ ా ఏ ా ల ు బయటపడుతున్నాయన్నారు నాయిని రాజేందర్ రెడ్డి. తనపై వచ్చిన ఆరోపణలపై మాట్లాడుతూ రాజకీయాల మీద విరక్తి చెందేలా కుట్రలు చేస్తున్నారు వినయ్ భాస్కర్ ఎన్ని కేసులు మోపిన నిలదొక్కుకున్న రాజేందర్ రెడ్డి అమ్ముడు పోతాడు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు కబ్జా చేశానని నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తా రేపు ఉదయం ఎనిమిది గంటలకు భద్రకాళి దేవాలయం వద్దకు కుటుంబ సభ్యులతో వస్తా వినయ్ భాస్కర్ కూడా కుటుంబ సభ్యులతో వచ్చి ప్రమాణం చేయాలి డబ్బులు తీసుకున్నట్లు, ఇతర పార్టీలకు అమ్ముడుపోయానని నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా నువ్వు మగాడివి అయితే నిరూపించు లేకుంటే నువ్వు ఎన్ని కబ్జాలు చేసావో నేను నిరూపిస్తా మనిషి పుట్టుక పుడితే అక్కడికి వచ్చి నిరూపించాలి నాపై మర్డర్ కేసు పెట్టి నన్ను, నా కుటుంబాన్ని రెండు నెలలు చాలా ఇబ్బందులు పెట్టారు, ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు 2014 లోనే చెడ్డి గ్యాంగ్ తరహాలో రాష్ట్రానికి వచ్చారు, మా దాంట్లో కొంతమంది దుర్మార్గులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు, మళ్లీ అమ్ముడు పోతాడు అంటూ సెల్ ఫోన్ లో మా వాళ్లే కొంతమంది సందేశాలు పంపిస్తున్నారు స్లం ఏరియాలను ఎంచుకొని 2, 3 వేలు పంచి గెలుద్దాం అనుకుంటున్నారు మేధావులు కలిసి వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. నా ఆస్తులను మీ ముందు ఉంచుతాను, నా డాక్యుమెంట్లు అన్నీ మీ ముందు ఉంచుతాను యూనివర్సిటీ గేట్ ఎదుట చెప్పులదండ కట్టి కూర్చుంటా యూనివర్సిటీ ప్రొఫెసర్లు, విద్యార్థులతో చర్చించి ఎవరు కబ్జా చేశారు అక్కడే తేల్చుకుందాం నాపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తా గత ఎన్నికల్లో రేవూరి ప్రకాష్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖర్చులకోసం కొంత ఇచ్చారు, రాఘవరెడ్డి 30 సంవత్సరాల నుంచి నాకు పరిచయం రెండు చేతులు జోడించి అడిగా నాకు సహకరించమని.. ఆయన కూడా ఎవరికి టికెట్ వచ్చిన గెలిపించుకుంటాం అని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, టిపీసీసి ఎస్సి డిపార్ట్మెంట్ కో ఆర్డినేటర్ ఎంపి ఆనంద్, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మీర్జా అజీజుల్లా బేగ్, జిల్లా ఐఎన్టియుసి చైర్మన్ కూర వెంకట్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఎస్సి డిపార్ట్మెంట్ డాక్టర్ పి రామకృష్ణ, జిల్లా ఓబిసి డిపార్ట్మెంట్ చైర్మన్ బొమ్మతి విక్రమ్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అలువాల కార్తిక్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, జిల్లా డాక్టర్ర సెల్ అధ్యక్షుడు డాక్టర్ శ్రవణ్, మున్నీసా బేగం, పులి రాజు, బొంత సారంగం, ఎర్ర మహేందర్, ఇప్ప శ్రీకాంత్, నాయిని లక్ష్మా రెడ్డి, తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, అంబెడ్కర్ రాజు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులూ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు కిలోల గంజాయిని
# పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు



**కాజీపేట, అక్టోబర్ 27, మనం న్యూస్ :** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం కాజీపేట రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టగా ఐదు కేజీల గంజాయి పట్టుబడిందని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కాజీపేట ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గంజాయి గుడుంబా, కల్తీ మద్యం, మత్తు పదార్థాలను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏదైనా సమాచారము, ఫిర్యాదుల కొరకు మొబైల్ నెంబర్ 8712659020 కు సంప్రదించగలరని కోరారు.

# నేడు మండలంలో గండ్ర జ్యోతి పర్యటన



**మొగుళ్ళపల్లి, అక్టోబర్ 27, మనం న్యూస్ :** ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని రంగాపురం, ఇస్సిపేట, చింతలపల్లి, మేదరమట్ల, ఎల్లారెడ్డి పల్లె, అంకుషాపూర్ గ్రామాలలోని భారత రాష్ట్ర సమితి ముఖ్య నాయకుల కార్యకర్తల ఆత్మీయ సమావేశాల్లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొంటారని కావున ఆయా గ్రామల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, రైతు సమన్వయకమిటీ మండల,గ్రామ అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్గురి తిరుపతి రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

**మల్హార్, అక్టోబర్ 27, మనం న్యూస్ :** మండల కేంద్రం తాడిచర్ల లో శనివారం మధ్యాహ్నం 1 గంటకు మల్హర్ మండల బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ హాజరవుతున్నారు కావున మల్హార్ మండల యూత్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జాగిరి హరీష్ ఒక ప్రకటన తెలిపారు

# మరణించిన పోలీస్ కుటుంబానికి భద్రత చెక్కు అందజేసిన సిపి



**వరంగల్, అక్టోబర్ 27, మనం న్యూస్ :** ఆకస్మికంగా మరణించిన కా ని స్ట బ ు ల్ కుటుంబానికి పోలీస్ భద్రత నుండి మంజూరైన చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం అందజేసారు. వివరాల్లోకి వెళితే గీసుగొండ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న డి.అశోక్ కుమార్ గత ఆగస్ట్ 28వ తేదిన గుండెపోటు తో మరణించాడు. దీనితో తెలంగాణ పోలీస్ భద్రత పథకం ద్వారా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి మంజూరు చేసిన 7 లక్షల 89 వేల ల రూపాయల చెక్కులను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మరణించిన కానిస్టేబుల్ సతీమణి ఝాన్సీ కి అందజేసారు. ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులపై ఆరా తీయడంతో పాటు, శాఖపరంగా రావల్సిన బెనిఫిట్లను అందజేసేందుకు తక్షణ చర్యలు గైకొనాల్సిందిగా పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో పరిపాలన విభాగం అదనపు డిసిపి రాగ్యానాయక్, ఏఓ రామకృష్ణ స్వామి, సెక్షన్ సూపరింటెండెంట్ యుగేందర్, పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధి శోభన్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి బిజెపి పార్టీలో చేరిన యువకులు



**వర్ధన్నపేట, అక్టోబర్ 27, మనం న్యూస్ :** కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అధికార పార్టీ బిఆర్ఎస్ పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. వర్ధన్నపేట పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సుమారు 100 మంది ఆ పార్టీకి రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరారు. శుక్రవారం వర్ధన్నపేట పట్టణంలోని ఫిరంగి గడ్డలో బిఆర్ఎస్ నాయకులు కొండేటి శ్రీధర్ ఆధ్వర్యంలో వడ్డెర కాలనీకి చెందిన పలువురు బిజెపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కొండేటి శ్రీధర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి, బన్న ప్రభాకర్, గాడిపెల్లి రాజేశ్వరరావు, మండల అధ్యక్షుడు రాయపురం కుమారస్వామి, అధ్యక్షులు చిటూరి రాజు తదితర బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి రైతులే బుద్ధి చెప్పుతారు

**-జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి**



**లింగాలఘనపూర్, అక్టోబర్ 27, మనం న్యూస్ :** వచ్చే ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి రైతులే సరైన బుద్ధి చెప్పుతారని స్థానిక జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. మండలంలోని వడ్డీచర్ల, పటేల్ గూడెం, చిటూర్ గ్రామాల్లో భారాస రాష్ట్ర యువ నాయకుడు, జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఉచిత కరెంట్, సబ్సిడీ ఎరువులు, రైతు బంధు, రైతు భీమా, ఐకేపీ వద్దు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల హృదయంలో నిలిచిపోయ్యాడని అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి కడియం ను గెలిపిచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్, సర్పంచ్ లు కడారి కృష్ణ, దేవేంద్ర మోహన్, ఎంపీటీసీలు తీగల సిద్దు గౌడ్, ఎర్ర సోమలక్ష్మి, బోయిని రాజు, దుసరి సోమ నర్సయ్య, రంగా రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు, మాజీ సర్పంచ్ లు పొన్నాల శేకర్ రెడ్డి, కద్దురి సోమీ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి ఇందిర ను గెలిపించాలి

## ఆరు గ్యారెంటీ పథకాలతో గడప గడపకు ప్రచారం



**లింగాల ఘనపురం, అక్టోబర్ 27, మనం న్యూస్ :** స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగ పురం ఇందిర ను గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి శివకుమార్ ఆధ్వర్యంలో మండ లంలోని జీడికల్, వనపర్తి, గ్రామా లలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, మండల అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్ (నర్సింహులు) మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు అధికారంలోకి రాగానే తప్పనిసరిగా అమలు చేస్తుందని అన్నారు. మరొక్కసారి కారు గుర్తుకు ఓటు వేసి మోసపోవద్దు అని ప్రజలను కోరారు. మండల మహిళ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, పరిదే రాజశేఖర్ పాల్గొన్నారు.

## దళారులను ఆశ్రయించవద్దు

**-ఏపిఎం మాదాడి రవి....**



**నర్మెట్ట, అక్టోబర్ 27, మనం న్యూస్ :** మండలంలోని హనుమంతపూర్ గ్రామంలో శుక్రవారం ఇంద్రధనస్సు గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపిఎం నాగేశ్వరరావు ప్రారంభించి మాట్లాడారు. రైతులు ఆరు కాలం పండించినధాన్యాన్ని దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాకంగా ఏర్పాటు చేసిన దానం కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయించి మద్దతు ధర 2203 కామన్ ధర 2183 కు అన్నారు. గ్రామైక్య సంఘం అధ్యక్షులు కుసుమ పాలకవర్గం వివో లు పినింటి కవిత, పుష్ప, సీసీ లు కవిత యాదగిరి, కుమారస్వామి, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా ఆశీస్సులు తీసుకున్న ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు



**పాలకుర్తి, అక్టోబర్ 27, మనం న్యూస్ :** మండలం లోని మల్లంపల్లి గ్రామంలో సద్గురు సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ శ్రీ నిత్యా నిర్మాలానంద డా:సెలువోజు చంద్రమౌళి సద్గురు మాత చంద్రకళ హేమలత దేవి నూతనంగా నిర్మించిన శ్రీ షిరిడి సాయి బాబా మందిర ప్రారంభోత్సవం విగ్రహా ప్రతిష్టన శుక్రవారం నిర్వహించడం జరిగినది. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వేద బ్రాహ్మణ రుత్వికులచే పూర్ణాహుతి కార్యక్రమంలో ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు శ్రీ సాయిబాబా ఆశీస్సులు తీసుకొని అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గం, తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని శిరిడీ సాయిబాబా యొక్క దివ్య ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఎంపిటిసిలు టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో గొడవలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**-ఎస్ఐ అభినవ్**



**కాటారం, అక్టోబర్ 27, మనం న్యూస్ :** రానున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో గొడవలు జరిగితే అందుకు బాధ్యులైన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కాటారం ఎస్సై అభినవ్ హెచ్చరించారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు ప్రజలు, పలు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. గతంలో జరిగిన ఎన్నికల గొడవలలో పాల్గొన్న వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. గత ఎన్నికలలో గొడవలకు బాధ్యులైన వారిని తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై అభినవ్ వెల్లడించారు.

# దుమ్ములేపుతున్న ఇసుక లారీలు





**-అడ్డుకున్న ఉప్పేడు వీరాపురం గ్రామస్తులు..**

**-రెండు గంటల పైగా నిలిచిపోయిన రాకపోకలు..**

**వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 27, మనం న్యూస్ :** మండలంలో పగలు రాత్రి తేడా లేకుండా జరుగుతున్న ఇసుక తోలకాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలోని గోదావరి నది తీరాల వద్ద ఇసుక సొసైటీల పేరుతో గోదావరి నుండి ఇసుక సేకరణ జరిపి ఆన్లైన్ ద్వారా ఇసుక విక్రయాలు కొనసాగిస్తున్నారు. ఇసుక లారీల కారణంగా ఇప్పటికే వెంకటాపురం చర్ల ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పూర్తిస్థాయిలో దెబ్బతిన్నది. ఆ మార్గంగానే నిత్యం వందలాది లారీలు దుమ్ము రేపుతూ తిరుగుతూ ఉండడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆగ్రహం చెందిన ఉప్పేడు వీరాపురం గ్రామస్తులు శుక్రవారం ఆర్ అండ్ బి ప్రధాన రహదారిపై లారీల రాకపోకలను అడ్డుకున్నారు. లారీల కారణంగా భారీ ఎత్తున దుమ్ము లేచి ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో రోగాల పాలవుతున్నారంటూ రహదారిపై రాస్తారోకో చేశారు. భారీ ఎత్తున ఇరువైపులా రాకపోకలు నిలిచిపోయాయి. సుమారు రెండు గంటలపాటు లారీల రాకపోకలు నిలిపివేయడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. గతంలో ఈ విషయంపైనే అనేకసార్లు అధికారులకు విన్నవించిన ఏమాత్రం ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆరోపించారు. వాహనాలు అడ్డుకున్నప్పుడు హడావిడిగా వచ్చిన అధికారులు నామమాత్రపు హామీలు ఇస్తూ వెళ్ళిపోతుండడంతో ఇసుక లారీల ద్వారా వచ్చే దుమ్ము కారణంగా తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న వెంకటాపురం పోలీసులు అక్కడకు చేరుకొని అధికారులతో మాట్లాడారు. ఇసుక లారీల కారణంగా దుమ్ము లేవకుండా ప్రతిరోజు క్రమం తప్పకుండా వాటర్ క్యూరింగ్ చేయిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు రాస్తారోకోను విరమించారు. ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి రహదారి మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తిచేసేలా సదరు కాంట్రాక్టర్ పై ఒత్తిడి తేవాలని, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నివారించాలని ఉప్పేడు వీరాపురం గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# పాత్రికేయులపై దాడి ప్రతిపక్షాల కుట్ర వాస్తవం కాదు



**భీమదేవరపల్లి, అక్టోబర్ 27, మనం న్యూస్ :** ముల్కనూర్ లో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ రసూల్పల్లి లో జరిగిన పాత్రికేయులపై దాడి అంశంలో మాట్లాడుతూ మండలంలోని రిపోర్టర్లతో తాము స్నేహభావంతో గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి వారితో మమేకమై మెలుగుతున్నామని అటువంటి వారిపై మేము దాడి చేశామనేది అసత్యమని ప్రతిపక్ష పార్టీలు కావాలని గొడవ దిగి వారే వీడియో రికార్డు చేస్తూ మమ్మల్ని మేము కాపాడుకునే ప్రయత్నం చేశామని పేర్కొన్నారు. అంతేకాకుండా అభివృద్ధి అనేది ఒక్కరోజులో జరిగిపోయేది కాదు అని నిరంతరం జరుగుతూనే ఉంటుందని దానికి ఎంతో కొంత కొలమానం అనేటువంటిది ఉండదని గతంలో నీటి కోసమై మహిళలు బిందెలు పట్టుకొని వెళ్లేవారని ఈ ప్రాంతంలో వ్యవసాయానికి నీటి కొరకై అర్ధరాత్రి వ్యవసాయ బావుల వద్దకు మోటార్లు పెట్టడానికి వెళ్లి కరెంట్ షాక్ తో చనిపోయే వారిని అటువంటి కష్టాలు నేడు లేవు అని అంతేకాకుండా గ్రామాలన్నీ కూడా పట్టణాల వలె వెడల్పైన రోడ్లతో విస్తారంగా అభివృద్ధి చెందాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్, జడ్పిటిసి వంగ రవీందర్, మండల పార్టీ అధ్యక్షుడు మార్పాటి మహేందర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మండల సురేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు శనిగరపు సదానందం, దార్ణ శ్రీనివాస్, ఎంపీటీసీ లు అప్పని పద్మ, బొల్లంపల్లి రమేష్, లాజర్, నవాబ్, పాషా తదితరులు పాల్గొన్నారు

# కేంబ్రిడ్జ్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



**కాటారం, అక్టోబర్ 27, మనం న్యూస్ :** మండల కేంద్రంలో గల కేంబ్రిడ్జ్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాల సునీల్ చారి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో గల కేంబ్రిడ్జ్ పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా విద్యా ప్రమాణాలను పాటించకుండా పాఠశాల యొక్క యాజమాన్యం విద్యాశాఖ నిబంధాలను తుంగలో తొక్కుతూ యధేచ్ఛగా నిర్వహిస్తున్నారని అయినప్పటికీ కూడా విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు విద్యా ప్రమాణాలలో ఏ ఒక్కటి కూడా పాటించకుండా జీవో :1,41,91 లను బేఖాతారు చేస్తూ విద్యార్థుల కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు సరిగా లేకుండా నడిపిస్తూ ప్రభుత్వ ఆమోదం లేకపోయినా కేంబ్రిడ్జ్ కు ముందు ఎ1 ను ప్రచురిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడ్తూ ఫీజుల రూపంలో వేలాది రూపాయలు దండుకుంటున్నారని అదే విధంగా అసలు ఆమోదం లేకపోయినప్పటికీ పాఠశాల నిర్వహిస్తూ పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా తయారు చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలో బోధించే సిబ్బందికి కనీస విద్యార్హతలు లేకపోయినా వారితో పాఠశాల నిర్వహిస్తూ విధ్యా ప్రమాణాలను తుంగలో తొక్కడమే కాకుండా విద్యార్థులు రవాణా చేయడానికి రవాణా శాఖ నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ బస్సులకు ఫిట్నెస్ లేకుండా నడిపిస్తూ విద్యార్థుల జీవితాలతో ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పాఠశాల యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకుని పాఠశాలను మూసివేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఆదివాసి నాయక్ పోడ్ లకు తీవ్ర అన్యాయం జరుగుతుంది




**- కూన దాయనంద స్వామి, అశోక్**

**కాటారం, అక్టోబర్ 27, మనం న్యూస్ :** భూపాలపల్లి కాటార మండల కేంద్రంలో ఆదివాసి నాయక పోడు గర్జనను జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు అశోక్ ప్రధాన కార్యదర్శి దయానంద స్వామి ముఖ్య అతిథితులుగా హాజరై వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పటినుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన తర్వాత కూడా ఆదివాసి నాయక్ పోడ్ లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన నాయక్ పోడ్ బ్రతుకులు మారడం లేదన్నారు. కొమరంభీమ్ లాంటి పోరాటయోధుల స్ఫూర్తితో ఆదివాసీ నాయక్ పోడ్ అందరం కలిసి ఐక్యంగా ముందుకెళ్లితే మన హక్కులను మనం సాధించుకోవచ్చు అని అన్నారు. కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని అన్నారు. 2005 -06 లో భూ అటవీ హక్కు చట్టం కింద పాత పద్ధతిని అనుసరించి పోడు పట్టాలు ఇవ్వాలని పేర్కొన్నారు. లక్ష్మీ దేవర్లకు ప్రభుత్వమే దేవాలయం కట్టించి, లక్ష్మీ దేవర పూజారులకు, శివసత్తులు పెన్షన్, డబుల్ బెడ్ రూమ్ అందించాలని తెలిపారు. ఆదివాసీ నాయక్ పోడ్ యువకులకు డిఆర్‌డిఏ ద్వారా డ్రైవర్ శిక్షణ ఇప్పించి ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజన బంధు అమలు చేయాలని, మూడెకరాల భూమి ఇవ్వాలని పేర్కొన్నారు. నాయకపోడు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర నాయక్ పోడ్ జన గణంకాలను చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య, గంజి రాజన్న, పొలం రాజేందర్, బచ్చాల ఎర్రయ్య, పొలం మల్లేష్, రామినేని సురేందర్, సుంకరి మల్లేష్, బిసుల లక్ష్మయ్య, గుంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జెఎంజె ఇండస్ట్రీస్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి




**రఘునాథపల్లి, అక్టోబర్ 27, మనం న్యూస్ :** జెఎంజె ఇండస్ట్రీస్ రైస్ మిల్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఫాదర్ రెవరెండ్ థామస్ రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన జెఎంజె ఇండస్ట్రీస్ రైస్ మిల్ ను ఫాదర్, రెవరెండ్ తామస్ రెడ్డి, గాదె చిన్నపు రెడ్డి, ఎరువా అజిత్ రెడ్డి కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు మేలు చేయాలనే సంకల్పంతో కంచనపల్లి గ్రామంలో ఇండస్ట్రీని నెలకొల్పడం జరిగిందని అన్నారు. మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ యుగంధర్, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, కంచనపల్లి పిఏసిఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్, నిడిగొండ పిఏసిఎస్ చైర్మన్ గంగిడి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్ గౌడ్, కంచనపల్లి సర్పంచి గవ్వని విజయ నాగేశ్వరరావు, ఎంపీటీసీ లు కామెడీ రమ్య రాజు, పేర్ని ఉషా రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ ఇబ్రహీం పాషా, టిడిపి నాయకులు ఎడ్ల మల్లేష్, బొక్క రామచంద్రయ్య (చంద్రబాబు), ఉమ్మగొని నర్సయ్య గౌడ్, ఏఈ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఫ్లాగ్ మార్చ్

**-ఓటర్లను ప్రోలోభ పెడితే ఎంతటి వారి పైన అయినా చట్టపరమైన చర్యలు తప్పవు**

**-సిఐ లు రంజిత్ రావు, కిరణ్**



**కాటారం, అక్టోబర్ 27, మనం న్యూస్ :** నవంబర్ 30 న జరిగే శాసనసభ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని శుక్రవారం కాటారం సిఐ రంజిత్ రావు, మహాదేవపూర్ సిఐ కిరణ్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాటారం సబ్ డివిజన్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. అందుకు ముందస్తు చర్యలో భాగంగా శుక్రవారం పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ చౌరస్తా వద్ద కవాతు ప్రారంభించారు. మండల పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. ఎన్నికల నియమావళి పట్ల పౌరులకు అవగాహన కల్పించడం కోసం మండల వ్యాప్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి పౌరుడు ఎన్నికల నియామావాళికి లోబడి నడుచుకోవాలి, బాధ్యతగా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా ఓటర్లను ప్రోలోబ పెడితే ఎంతటి వారి పైన అయినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతతో ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు అభినవ్, సురేష్, ప్రసాద్, నరేష్, సుధాకర్, రాజ్ కుమార్, లక్ష్మణరావు, థామస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్యార్మీ వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ టౌన్, అక్టోబర్ 27, మనం న్యూస్ :** వరంగల్ ఎల్బీనగర్ లో ఖాదరియా మజీద్ లో గ్యార్మీ వేడుకలకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మత పెద్దలు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నన్నపునేని



**ఖిలా వరంగల్, అక్టోబర్ 27, మనం న్యూస్ :** ఖిలా వరంగల్ తూర్పు కోట కు చెందిన మాటేటి గణేష్ బాబు ఇటీవల మరణించిగా శుక్రవారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారి నివాసానికి వెళ్లి గణేష్ బాబు చిత్రపటం వద్ద నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట ఖిలా వరంగల్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు ఉన్నారు




# జనగామ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి

**జనగామ, అక్టోబర్ 27, మనం ప్రతినిధి :** జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో గత కొన్ని రోజులుగా నీకా నాకా అన్న విధంగా టీపీసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తో పాటు మరో ఎనిమిది మంది దరఖాస్తు చేసుకోగా టిపిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య టిఆర్ఎస్ పార్టీలో చేరడం తో కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి లైన్ క్లియర్ అయినట్లుగా కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంతో పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రచారం నిర్వహిస్తున్నారు. కానీ ఏఐసిసి విడుదల చేసిన రెండో లిస్టులో జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొమ్మూరి ప్రతాపరెడ్డిని నియమించారు. దీంతో ఎట్టకేలకు ఉత్కంఠ తొలగిపోయింది. నియోజకవర్గం జనగామ నియోజకవర్గం, పేరు కొమూరి ప్రతాపరెడ్డి ఎల్ఎల్బి, సామాజికవర్గం ఓ సి,. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు. ఆయన 2004 నుండి 2008 వరకు చేర్యాల నియోజకవర్గం ఎమ్మెల్యేగా పని చేశాడు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్యే అధికారంలో ఉన్న వ్యక్తిఅధికార ప్రారంభం 2004 నుండి 2009



నియోజకవర్గం, చేర్యాల నియోజకవర్గం వ్యక్తిగత వివరాలు జననం 2 జనవరి 1958నరసాయిపల్లి గ్రామం, మద్దూరు మండలం, సిద్ధిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం, భారతదేశం రాజకీయ పార్టీ కాంగ్రెస్ పార్టీ, ఇతర రాజకీయ పార్టీలు, తెలంగాణ రాష్ట్ర సమితి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతా పార్టీ, తల్లిదండ్రులు నారాయణ రెడ్డి, జీవిత భాగస్వామి అరుణ, సంతానం ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె, నివాసం హైదరాబాద్ జి వృత్తి జి రాజకీయ నాయకుడు, జననం, విద్యాభ్యాసం, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి 2 జనవరి 1958 లో తెలంగాణ రాష్ట్రం, సిద్ధిపేట జిల్లా, మద్దూరు మండలం, నరసాయిపల్లి గ్రామంలో జన్మించాడు. ఆయన ఎంఏ ఎల్ఎల్బి పూర్తి చేశాడు. రాజకీయ జీవితం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి జడ్పీటీసీగా ఎన్నికయ్యాడు. ఆయన 2004 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చేర్యాల నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి మండల శ్రీరాములుపై 25250 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. ఆయన 2008 లో జరిగిన ఉప ఎన్నికల్లో చేర్యాల నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి పొన్నాల వైశాలిపై 14464 ఓట్ల మెజారిటీతో రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు. చేర్యాల నియోజకవర్గం 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా జనగామ నియోజకవర్గంలో విలీనమైన తరువాత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జనగామ నుండి పోటీ చేసి కేవలం 236 ఓట్లతో ఓడిపోయాడు. ఆయన 2011లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ నుండి సస్పెండ్ అయ్యాడు. ప్రతాప్ రెడ్డి 2011లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరి పార్టీలో కేంద్ర పాలక మండలి సభ్యుడిగా పని చేసి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకంగా తీర్మానం చేయడంతో ఆయన పార్టీ నుండి బయటకు వచ్చాడు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి 6 జనవరి 2014న భారతీయ జనతా పార్టీలో చేరాడు. ఆయన 2014 లో జనగామ అసెంబ్లీ నియోజకవర్గం నుండి బిజెపి తరఫున పోటీ చేసి ఓడిపోయాడు. ప్రతాప్ రెడ్డి భారతీయ జనతా పార్టీ సభ్యత్వానికి 9 జనవరి 2018 న రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరాడు. ఆయన జూన్ 2019లో తెలంగాణ శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో రంగారెడ్డి స్థానిక సంస్థల ఎంఎల్‌సి స్థానానికి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి 244 ఓట్ల తేడాతో ఓడిపోయాడు. ఈ ఎన్నికల్లో పోలైన 797 ఓట్లలో టీఆర్ఎస్ అభ్యర్థి పి మహేందర్ రెడ్డి కి 510 ఓట్లు దక్కగా, ప్రతాప్‌రెడ్డికి 266 ఓట్లు లభించాయి.

## ఎన్నికల ప్రక్రియ పై

# రాజకీయ పక్షాలకు అవగాహన అవసరం

**-వరంగల్ తూర్పు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా**

**-వివిధ రాజకీయ పక్షాలతో ఎన్నికల నిర్వహణ, ప్రక్రియపై సమావేశం...**



**జిడబ్ల్యుఎంసీ, అక్టోబర్ 27, మనం న్యూస్ :** ఎన్నికల ప్రక్రియ పై రాజకీయ పక్షాలకు అవగాహన అవసరం అని వరంగల్ తూర్పునియోజక వర్గ రిటర్నింగ్ అధికారి బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. శుక్రవారం వరంగల్ తూర్పు106- నియోజక వర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ప్రక్రియ, నామినేషన్ విధానం, సువిధ అప్ ద్వారా ఫిర్యాదు చేసే విధానం, ఎన్నికల సరళిపై అవగాహన కోసం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆర్ఓ హాజరై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ఎంసిసి పై రాజకీయ పార్టీలకు అవగాహన ఉండాలని, నామినేషన్ ప్రక్రియ గురించి ఏమైనా అనుమానాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేసుకోవాలని, సువిధ పోర్టల్ ద్వారా నామినేషన్ లను దరఖాస్తు చేసుకోవచ్చునని, పేర్కొన్న అన్ని అంశాలను సమగ్రంగా పూర్తి చేయవలసి ఉంటుందని, సూచించిన అన్ని కాలమ్స్ ను పూరించాలని, ఖాళీగా వదిలి వేస్తే నామినేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంటుందని, దరఖాస్తు అనంతరం ఒక సెట్ జిరాక్స్ తీసుకొని అందుబాటు ఉంచుకొని నామినేషన్ సమర్పణ సమయంలో అందజేయాలని, ప్రజలకు అభ్యర్థుల గురించిన కనీస అవగాహన కోసం ఎంసిఎంసి నిబంధనలకు లోబడి పోటీ చేయు అభ్యర్థులు 3 పర్యాయాలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా యాడ్ ల రూపం లో ప్రచారం చేయాల్సి ఉంటుందని, అభ్యర్థులు ప్రచారం కోసం నిర్వహించే ఆర్థిక పరమైన ప్రతి అంశాన్ని ఎక్స్పెండిచర్ లెక్కించడం జరుగుతుందని, ఎన్నికల సంఘం సూచించిన విధంగా ప్రతి అభ్యర్తి ఎన్నికల ఖర్చు రూ. 40 లక్షలకు మించరాదని, ఫారం 8 లో సూచించిన విధంగా పోలింగ్ ఏజెంట్స్ కు బ్యాడ్జేస్, గుర్తింపు కార్డ్ లు అందజేయడం జరుగుతుందని, నామినేషన్ దరఖాస్తు లో ఎలాంటి తప్పులు దొర్లకుండా ఉండడానికి ఎన్నికల సంఘం ఆగస్టు 2023 లో ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచిన నామినేషన్ టెంప్లేట్ ను డౌన్ లోడ్ చేసుకొని పూరించడం ద్వారా తప్పులు దొర్లకుండా నివారించవచ్చునని ఇట్టి ప్రక్రియ అభ్యర్థులకు ఉపయుక్తం అని, నామినేషన్ సమర్పించే క్రమం లో అభ్యర్థి తో పాటు 4 గురికి మాత్రమే అనుమతి ఉంటుందని, ఒక్కో అభ్యర్థి 2 నియోజక వర్గాల్లో మాత్రమే పోటీ చేసే అవకాశం ఉంటుందని ఇందుకోసం 4 సెట్ ల నామినేషన్ పత్రాలు మాత్రమే సమర్పించడానికి వీలుందని, సువిధ, సీ విజిల్ ఆప్, పోస్టల్ బ్యాలెట్ వినియోగం, 12 డిపిడబ్ల్యుడి, ఓట్ల గురించి రాజకీయ పక్షాలు ప్రజలలో చైతన్యం కలిగించాలని ఈ సందర్భంగా ఆర్ఓ కోరారు. అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, తహశీల్దార్ ఇక్బాల్, మాస్టర్ ట్రైనర్ సందీప్ కుమార్ తో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు సయ్యద్ ఫైజుల్ల ఎంఐఎం, పాల్గొన్నారు.

## కొబ్బరికాయలు పూజా సామాగ్రి, తలనీలాలు వేలం ద్వారా రూ.35,05,000 లక్షల ఆదాయం



**పాలకుర్తి, అక్టోబర్ 27, మనం న్యూస్ :** శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో కొబ్బరికాయలు, పూజ సామాగ్రి, తలనీలాలు పోగు చేసుకోని, అమ్ముకునే హక్క బహిరంగ వేలం కమీషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయం హైదరాబాదు నందు శుక్రవారం నిర్వహించడం జరిగినది. వేలం ద్వారా ఆలయానికి రూ35,05,000 లక్షలు దేవాలయానికి ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ బి లక్ష్మీ ప్రసన్న తెలిపారు. పాలకుర్తి మండల కేంద్రం చెందిన సింగ మహేందర్ రాజు రూ 25,05,000 లక్షల పాట పాడి కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్ముకునే హక్కుపొందినారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది అధనంగా రూ.3,47,000 ఆలయానికి ఆదాయం వచ్చినట్లు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ గ్రామానికి చెందిన బొజ్జ ఏడుకొండలు రూ.10,00,000 లక్షల హెచ్చు పాట పాడి తలనీలాలు పోగు చేసుకోను హక్కు దక్కించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటదారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత బిజెపి, కాంగ్రెస్ మాయమాటలు నమ్మే పరిస్థితుల్లో లేరు ఎమ్మెల్యే చల్లా

**-కాంగ్రెస్, బిజెపి పార్టీలకు రాజీనామా చేస్తూ బిఆర్ఎస్ లో చేరిన యువ నాయకులు..**

**-చల్లా ధర్మారెడ్డి అభివృద్ధి బాటలో పయనిస్తామని, వారి గెలుపుకు కృషిచేస్తామని వెల్లడి..**



**వరంగల్, అక్టోబర్ 27, మనం న్యూస్ :** యువత బిజెపి, కాంగ్రెస్ పార్టీలను నమ్మే పరిస్థితుల్లో లేరని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండలోని వారి నివాసంలో సంగెం మండలం జాటోతు తండా కి చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన పలువురు యువనాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేస్తూ ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చెప్పే మాయమాటలు విని యువత మోసపోవద్దని, పెడదారిన పడవద్దని కోరారు. గత పది సంవత్సరాల క్రితం తెలంగాణా ప్రాంతం ఎట్లా ఉండెనో ప్రస్తుతం ఎలా సీఎం కేసీఆర్ పాలనలో ఎంత అభివృద్ధి జరిగిందో యువత గమనించాలి తెలుసుకోవాలి. ఏండ్ల తరబడి అధికారంలో ఉన్నా కాంగ్రెస్, దశాబ్ద కాలంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తెలంగాణాకి చేసిందేమీలేదని అన్నారు. గ్రామాలలో పర్యటిస్తున్న ప్రతిపక్ష నాయకులను తెలంగాణాకు ఏమిచేశారో చెప్పాలని నిలదీయాలని ప్రజలను కోరారు. పార్టీలో చేరినవారిలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు జాటోతు అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు జాటోతు రాజేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు గుగులోతు వెంకన్న, నాయకులు జాటోతు సుధాకర్, రాజకుమార్, వంశీ, ప్రవీణ్, నాగరాజు, వెంకటేష్, సాయికుమార్, రాకేష్, ఈరు, రాకేష్, బిక్షపతి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ ప్రచార కార్యదర్శి జాటోతు రాజేష్, బిఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షులు జాటోతు రామ్మూర్తి, లోకేష్, వెంకటేష్, మహేష్, కేతన్, ప్రశాంత్, భరత్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మండల బూత్ స్థాయి సమావేశం



**ఇబ్రహింపట్నం అక్టోబర్ మనం న్యూస్ 27:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వెంకటేశ్వర స్వామి కల్యాణ మండపంలో బిఆర్ఎస్ పార్టీ మండల బూత్ స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈసందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విధ్యసాగర్ రావు,కోరుట్ల ఎమ్మెల్యే భీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పాల్గొన్ని సర్పంచ్ , ఎంపీటీసీ లకు పార్టీ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కంఠం భారతి, ,ఎంపీపీ జజాల భీమేశ్వరి , వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి , మండల సర్పంచులు,ఎంపీటీసీ లు ముఖ్య కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శనివారం రాత్రి పాక్షిక చంద్ర గ్రహణం



**రాయికల్ ,అక్టోబర్ 27 మనం న్యూస్:** స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సరము ఆశ్వయుజ శుక్ల పూర్ణిమ శనివారం తేది 28-10-2023వ తేదీ రాత్రి, అంటే 29వ తేదీ ఆదివారం ప్రారంభ సమయంలో రాహుగ్రస్త ఖండగ్రాస సోమోపరాగము అనగా పాక్షిక చంద్రగ్రహణం ఏర్పడుతుందని తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ తెలిపారు .అక్టోబర్ 28వ తేదీ శనివారం అర్ధరాత్రి అనగా ఆదివారం ఉదయత్పూర్వం 1.06 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై 2.22 నిల వరకు ఉంటుంది. 1 గంట 16 నిమిషాలు గ్రహణ సమయం అని తెలిపారు. ఈ గ్రహణము అశ్వినీ నక్షత్రం,మేషరాశిలో ఏర్పడుతుంది. అశ్వనీ భరణీ, కృత్తికా 1వపాదం మేషరాశివారు చూడరాదు. కుంభం, వృశ్చికం, కర్కాటకం, మిథునం రాశుల వారికి శుభం. తుల, ధనస్సు, సింహం, మీన రాశుల వారికి మధ్యమం. మేషం, వృషభం, కన్య, మకర రాశుల వారికి దోషము అని అన్నారు.గ్రహణ దోషమున్నవారు, పై నక్షత్రములవారు వారి పురోహితులు ను అడిగి గ్రహణ పరిహారం చేసుకోవాలని సూచించారు . శనివారం రాత్రి ఎనిమిది గంటలలోపు భోజనములు చేయవలెను. గ్రహణసమయంలో ఏమి తినరాదు. గర్భవతులు రాత్రి 11.00 నుండి ఆదివారం తెల్లవారుజామున 4.00 వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.గర్భిణీ స్త్రీలు ఇంట్లో నుంచి బయటకు రాకూడదని చెరుకు మహేశ్వర శర్మ తెలిపారు.

## నగదు జప్తు

**రాయికల్ ,అక్టోబర్ 27 మనం న్యూస్:** రాయికల్ పట్టణంలో శుక్రవారం సాయంత్రం శివాజీ విగ్రహం వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి ఎలాంటి రశీదు పత్రాలు లేకుండా అరవై వేల రూపాయలు కలిగి ఉండడం తో ఆ డబ్బు లను జప్తు చేసి గ్రీవెన్స్ సెల్ జగిత్యాల కు పంపామని రాయికల్ యస్ ఐ అజయ్ గౌడ్ తెలిపారు . ఎన్నికల కోడ్ ఉన్నందున తగు రశీదులు లేకుండా యాభై వేల రూపాయలకు మించి ఎవరూ తీసుకవెళ్ళవద్దని యస్ ఐ తెలిపారు.

## రాయికల్‌లో గడపగడపకు బిజెపి

**,రాయికల్ ,అక్టోబర్ 27 మనం న్యూస్:** రాయికల్ పట్టణంలోని 26వ బూత్ 3వ వార్డ్ లో దళిత మోర్చా పట్టణ అధ్యక్షుడు బన్న సం0జీవ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున గడపగడపకు బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించా రు.



జగిత్యాల నియోజకవర్గం బిజెపి అభ్యర్థి డాక్టర్ భోగ శ్రావణి గెలుపు కొరకు ప్రచారం చేశారు. దళిత మోర్చా పట్టణ అధ్యక్షుడు బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు గట్టు నరేష్, రాసమల్ల రాజయ్య, ప్రధాన కార్యదర్శి పరంకుశం పాల్గొన్నారు.

# పేద బిడ్డను, పల్లెటూరి బిడ్డను ఒక్క అవకాశం ఇచ్చి చేతి గుర్తు పైన ఓటు వేయండి

### -వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్



**వేములవాడ అక్టోబర్ 17 మనం న్యూస్ :** వేములవాడ మున్సిపల్ పరిధి లోని తిప్పాపురంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి ప్రారంభించారు. తదనంతరం తిప్పాపురం లో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల సంక్షేమ పథకాలను వివరించారు.కాంగ్రెస్ పార్టీలో 50 మంది చేరారు.ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పేద బిడ్డను పల్లెటూరి బిడ్డను ఒక్క అవకాశం ఇచ్చి చేతి గుర్తు మీద ఓటు వేయాలని ప్రజలను అందుబాటులో ఉండే వ్యక్తిని ఒక్క అవకాశం ఇచ్చి మీకు సేవ చేసే భాగ్యం కల్పించండి అని ఆయన ప్రజలను కోరారు. నేను లోకల్ బిడ్డను.. అధికార పార్టీ నుండి పోటీ చేసే వ్యక్తి నాన్ లోకల్ వ్యక్తి ఈ ప్రాంతానికి సంబంధం లేని వ్యక్తి అని ఒక్కసారి ఆలోచించండి ఏ ఆపద వచ్చినా అందుబాటులో ఉండి మీకు సేవ చేసిన వ్యక్తిని ఈ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాల్సిందిగా చేతులు జోడించి మిమ్మల్ని వేడుకుంటున్నామని ఆయన ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల 25 వందల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని వారన్నారు గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని వారన్నారు. ప్రతి మహిళ ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయొచ్చని గృహలక్ష్మి పథకం కింద 200 యూనిట్ల కరెంటు ఉచితంగా కరెంటు ఇస్తామని వారన్నారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి కూడా 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని వారన్నారు ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇస్తామని వారన్నారు. చేయూత పథక కింద నాలుగు వేల రూపాయల వృద్ధులకు నెలవారి పింఛన్ ఇస్తామని వారన్నారు. 10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తుక్కుగూడ సభలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ గారు ప్రకటించారని వారన్నారు. గెలిచిన వెంటనే సంక్షేమ పథకాలు అమల్లోకి వస్తాయని ఆయన అన్నారు ఈసారి తప్పకుండా కాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరు ఆశీర్వదించి అధికారంలోకి తీసుకురావాలని ఆయన అన్నారు ప్రతి ఒక్కరు చేతి గుర్తు పైన ఓటు వేసి వారి మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగర0 వెంకటస్వామి నాయకులు సంఘ స్వామి యాదవ్, చిలుక రమేష్, తుమ్ మధు, కనికరపు రాకేష్, అక్కన్న పెల్లి నరేష్, నాగుల విష్ణు, ఇన్నారెడ్డి నాగుల రవీందర్, కదిర రాజకుమార్, నాగుల మహేష్, వస్తాది కృష్ణ, మామిడాల శ్రీకాంత్, ఇర్ఫాన్, గుర్రం తిరుపతి సాబీర్, బాలసాని తేజ, చిలువేరి శ్రీనివాస్, దేవేంద్ర, రేణుక, ఖమ్మం గణేష్, బైరగోని చిరంజీవి, చాంద్, హతావ్, రజాక్, ఫెరోజ్, మూల కిషోర్, కూర దేవయ్య, నాగుల రాము,తంగేళ్ల గణేష్, కోయల్కర్ మస్తాన్, మండలజు సందీప్, చిన్న తదితరులు ఉన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 27, మనం ప్రతినిధి :** వానాకాలం 2023-24 వరి ధాన్యం కొనుగోళ్ల లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిబంధనల మేరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కోరారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లర్లు, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు, అధికారులతో శుక్రవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున రైతుల ధాన్యం కొనుగోలును ఎలాంటి ఇబ్బందులు లేకుండా కోనుగోలు చేయాలన్నారు. పండించిన వరి ధాన్యాన్ని రైతుల దగ్గరి నుండి కొనుగోలు చేయాలని, కొనుగోలు



కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా గన్ని బ్యాగులు, తార్పాలిన్ లు, ప్యాడిక్లీనింగ్ మిషన్ లు, టెంట్ లు, మంచి నీళ్లు, కుర్చీలు, గన్ని బ్యాగ్స్ నిల్వ ఉంచడానికి ఒక రూంను అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 25 లక్షల గన్ని బ్యాగ్స్ అవసరం కానున్నాయని గన్ని బ్యాగ్స్ కొరత ఉంటే మిల్లర్లు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎఫ్ఏక్యూ నియమాలు గల నాలుగు ఫ్లెక్సీలను వరి దాన్యం కోనుగోలు కేంద్రాల వద్ద, గ్రామ పంచాయితీ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేయాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తూనికలు, కొలతలు శాఖ ద్వారా అనుమతి పొందిన డిజిటల్ వేయింగ్ మిషన్ లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, తీసుకు వచ్చేటప్పుడు వారి వెంట పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ కార్డు తప్పనిసరి తీసుకురావాలని, పట్టాదారు పాసు పుస్తకాలు లేనియెడల స్థానిక వ్యవసాయ శాఖ అధికారితో లెటర్ తీసుకురావాలని అన్నారు. నాణ్యమైన వరి ధాన్యాన్ని తేమ శాతం తక్కువ ఉండేలా చూసుకోవాలని ఎలాంటి తాలు, రాళ్ళు, మట్టి గుళ్ళలు లేకుండా ఉన్న వరిదాన్యాన్ని కోనుగోలు కేంద్రాలకు తరలించాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలులో అవకతవకలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకో వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ పీడీ పురుషోత్తం, డిసిఎస్ఓ నర్సింగ రావు, సివిల్ సప్లై డిఎం పాల్గొన్నారు.

## మొదలైన బిఆర్ఎస్ పార్టీ ప్రచారం

**ఇబ్ర హింపట్నం అక్టోబర్ (27)మనం న్యూస్:** ఆదరించి చేరదిస్తె అండగా ఉంటానని కోరుట్ల భిఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలం లోని



అమ్మక్కపేట్,డబ్బా, వర్షకొండ,కోమటి కొండాపూర్ గ్రామాల్లో శుక్రవారం కారు గుర్తు కు ఓటు వేసి గేలిపించాలని కోరుతు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విధ్యసాగర్ రావుతో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా అయాగ్రామలలో ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు. గ్రామలలో భిజేపీ,కాంగ్రెస్ పార్టీ నాయకులకు బిఆర్ ఎస్ పార్టీ కండువ కప్పి పార్టీ లోకీ ఆహ్వానించారు.కాగ ప్రచారం లో అయా గ్రామలల ప్రజలు ,నాయకులు డాక్టర్ సంజయ్ కీ బ్రహ్మరథం పట్టారు.ఈకార్యక్రమంలో అయా గ్రామల నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాగర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వీణవంక అక్టోబర్ 27మనం న్యూస్:** వీణవంక మండల కేంద్రంలోని ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి నివాసంలో వ్యక్తిగత సహాయకుడు సాగర్ రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ దేవుని కోరుకుంటున్నాను ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. కౌశిక్ సమక్షంలో ఈ జన్మదినం జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేణుక తిరుపతి రెడ్డి, మాడ వనమాల సాధవరెడ్డి, ఫాక్స్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, యూత్ నాయకులు ఇప్పలపల్లి మధుసూదన్ రెడ్డి, శివ యాదవ్,చరణ్, పున్నం, కొండల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**ఖిలా వరంగల్, అక్టోబర్ 27, మనం న్యూస్ :** తూర్పు కోట కు చెందిన కమ్మగోని వెంకటయ్య ఇటీవల మరణించిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి వెంకటయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట ఖిలా వరంగల్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు ఉన్నారు.

## ఎన్నికల ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్




**వరంగల్, అక్టోబర్ 27, మనం న్యూస్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచార రథాలను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ జెండా ఊపి ప్రారంభించారు.

## బొడ్రాయి పునః ప్రతిష్టాపన మహోత్సవమునకు హాజరైన ఎమ్మెల్యే నన్నపునేని



**వరంగల్, అక్టోబర్ 27, మనం న్యూస్ :** వరంగల్ ఫోర్ట్ రోడ్ లో బొడ్రాయి పునః ప్రతిష్టాపన మహోత్సవముకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, భక్తులు ఉన్నారు.

# గడప గడపకు 6 గ్యారెంటీ పథకాలను వివరించిన క్లస్టర్ ఇంచార్జిలు





**ములుగు, అక్టోబర్ 27, మనం న్యూస్ :** ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు తుక్కుగూడలో జరిగిన భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్తు క్లస్టర్ ఇంచార్జిలు వివరించారు. శుక్రవారం మంగపేట మండల తిమ్మంపేట గ్రామంలో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి & ములుగు ఎమ్మెల్యే నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ ఆదేశాల మేరకు క్లస్టర్ ఇంచార్జ్ లు మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, చిన్నపల్లి రాంబాబు ఆధ్వర్యంలో తుక్కుగూడలో జరిగిన భారీ బహిరంగ సభలో జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్తూ వివరించారు. మహాలక్ష్మి పథకం కుటుంబంలో మహిళకు నెలకు 2500 రూపాయల నగదు, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా పథకం ఎకరాకు 15 వేల రూపాయల పెట్టుబడి ఆర్థిక సహాయం, వరి పంటకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్, వ్యవసాయ కూలీలకు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం, గృహ జ్యోతి పథకం గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇంటి పథకం ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం, యువ వికాస పథకం విద్యార్థులకు ఐదు లక్షలతో విద్య భరోసా కార్డు, చేయూత పెన్షన్, ఆసరా పెన్షన్ 4000 రూపాయలకు పెంపు, ఈ ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే అమలు చేస్తాం అని టీపీసీసీ అధ్యక్షులు పెద్దలు అనుముల రేవంత్ రెడ్డి, సీయల్పి నేత పెద్దలు బట్టి విక్రమార్క సంతకం పెట్టి హామీ ఇచ్చారు అని వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, ఎస్సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దిగొండ కాంతారావు, యిన్‌టక్ మండల అధ్యక్షులు పుల్లూరి తిరుపతి, మండల సీనియర్ నాయకులు మైపా లాలయ్య, బోడ బొర్రయ్య, శివయ్య, ఎల్‌పి కిరణ్, బసరి హరికృష్ణ, దుర్గం శివప్రసాద్, బిక్షపతి, చిన్నపల్లి స్వామి, గొనె ఏడుకొండలు, బోడ రామచంద్రం, పాపాక నరేందర్, మీస రామారావు, తదితరులు పాల్గొన్నారు.





# మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో అంతులేని అవినీతి

**వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 27, మనం న్యూస్ :** కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో అంతులేని అవినీతి జరిగిందని మావోయిస్టు పార్టీ జేయండబ్ల్యూపి డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేష్ ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం సోషల్ మీడియా వేదికగా మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ప్రాజెక్టు నిర్మాణం పేరుతో సీఎం కేసీఆర్ భారీ ఎత్తున కాంట్రాక్టర్ వద్ద నుండి కోట్లలో సొమ్ములు వసూలు చేసిన కారణంగానే సదర్ కాంట్రాక్టు సంస్థ భారీ అవకతవగలకు పాల్పడిందని విమర్శించారు. భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ వద్ద నిర్మించిన లక్ష్మీ బ్యారేజ్ 19, 20, 21 వ పిల్లర్ల వద్ద అంతర్జాతీయ వంతెన పై 30 మీటర్లకు పైగా కృంగిపోవడం దారుణమైన సంఘటనగా అభివర్ణించారు. వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మించి కేవలం మూడు సంవత్సరాలు పూర్తికాగా, అప్పుడే ప్రాజెక్టు నిర్మాణంలో ఇటువంటి సంఘటనలు జరగడం కేసీఆర్ అవినీతి అక్రమాలకు నిదర్శనం అన్నారు. కెసిఆర్ కుటుంబం సదరు కాంట్రాక్టు కంపెనీ వద్ద భారీ మొత్తంలో ముడుపులు తీసుకున్న కారణంగానే ఆ కాంట్రాక్టర్ నాశరకంగా నిర్మాణం చేపట్టి నట్లు తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలోనే పిల్లర్ల వద్ద పగుళ్లు సంభవించాయని, ఈ విషయం బయటకు రావడంతో మీడియా, ప్రజా సంఘాలు, బూర్జువా పార్టీలను అక్కడకు రానేయకుండా పోలీస్ ఫోర్స్ తో అడ్డుకొని ధర్నాలు, రాస్తారోకోలు చేయకుండా విషయాన్ని బయటకు రాకుండా అడ్డుకున్నారని వివరించారు. మీడియాను సైతం అడ్డు కొన్నారని తెలిపారు. ఆంధ్ర పాలకులు పెద్దమనుషుల ఒప్పందంలో భాగంగా గతంలో ఈ ప్రాంతాన్ని ఆంధ్రాలో కలుపుకొని తెలంగాణ నీళ్లు, నిధులు, నియామకాలతో పాటు వనరులన్నింటినీ దోచుకున్నారని, ఆ కారణంగానే తెలంగాణ ఉద్యమం ప్రారంభమైందని అన్నారు. సబ్బండ వర్ణాల పోరాటం కారణంగానే దశాబ్దాల పోరాటం , అనేకమంది ప్రాణ త్యాగాల అనంతరం తెలంగాణను సాధించుకున్నామని తెలిపారు. కానీ నేడు టిఆర్ఎస్ ప్రభుత్వం మేడిగడ్డ ప్రాజెక్టుతో పాటు ఇతర నిర్మాణాలను ఆంధ్ర కాంట్రాక్టర్లకే ఇచ్చి నాశనం నిర్మాణాలకు కారణం అవుతుందని విమర్శించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రజల పంట పొలాలను సాగు భూములను నయాన, భయాన బెదిరించి ప్రభుత్వం లాక్కుందన్నారు. భూములు కోల్పోయిన వారికి సరైన నష్టపరిహారం చెల్లించకపోగా ఆ రైతులు ఎక్కడకు వెళ్లిన న్యాయం జరగలేదన్నారు. గోదావరి నదిపై ప్రాజెక్టును నిర్మించినా స్థానికులకు ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఇవ్వలేదని విమర్శించారు. పెట్టుబడిదారులు, భూస్వాములు, ఫ్యాక్టరీలకు మాత్రమే ఈ ప్రాజెక్టు ద్వారా ఎక్కువ శాతం నీరు ప్రభుత్వం అందించింది అన్నారు. తెలంగాణ ప్రజల కష్టార్జితమైన సొమ్ముతో భారీ హంగు ఆర్భాటాలతో ఇంత పెద్ద ప్రాజెక్టు నిర్మించామని చెప్పుకుంటూ, కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని, తెలంగాణ సస్యశ్యామలం అయిపోతుందని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో రూ లక్ష రుణమాఫీ చేశారని, రైతుల అప్పులు తీరకపోగా రైతుల ఆత్మహత్యలు ఆగలేదన్నారు. గత ప్రభుత్వాలు 60 సంవత్సరాల లో చేయలేని అభివృద్ధిని తమ ప్రభుత్వం కేవలం 10 సంవత్సరాల్లోనే చేసి చూపించిందని సీఎం కేసీఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారని ఆరోపించారు. అక్టోబర్ 21వ తేదీ మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోవడం చూస్తే ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కెసిఆర్ కుటుంబం ఎంత కమిషన్ తీసుకొని అవినీతికి పాల్పడింది ప్రజలకు అర్థమైపోతుందన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు పొంగిపోవడంతో వదిలిన నీరంతా వృధాగా సముద్రం పాలు అవుతోందని, దీనికి కేసీఆర్ ఏ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.